




గృహ నిర్మాణాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి పేదవాడి సొంతింటి కలను నిజం చేసేందుకు చేపడుతున్న జగనన్న ఇళ్ల నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించిచాలని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.ఆదివారం నగరంలోని ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి త నివాసంలో గహ నిర్మాణశాఖ డిఇ, ఏఈలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులనుద్ధేశించి మాట్లాడారు. ఇప్పటి వరకు ఆత్మకూరు నియోజకవర్గంలో గహ నిర్మాణాల పురోగతికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి

ఐక్య పోరాటాలు

సిడబ్ల్యుఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి జోసెఫ్ - ముగిసిన జాతీయ సమావేశాలు



మాట్లాడుతున్న జోసెఫ్

ప్రజాశక్తి-నెల్లూరు

భవన నిర్మాణ రంగం కార్మికులు పోరాడి సాధించుకున్న వెల్ఫేర్ బోర్డు నిధులను ఆ రంగం కార్మికుల సంక్షేమానికే ప్రభుత్వాలు ఖర్చు చేయాలే తప్ప ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు మళ్లించకూడదని సిడబ్ల్యూఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి యు.పి జోసెఫ్ పేర్కొన్నారు. వెల్ఫేర్ బోర్డు నిధులను సద్వినియోగం కోసం కార్మికులను ఐక్యపోరాటాలకు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 15,16,17 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం అఖిల భారత కమిటీ సమావేశాలు ముగిశాయి. సమావేశాలు ముగింపు సందర్భంగా ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో సిడబ్ల్యూఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి యు.పి. జోసెఫ్ మాట్లాడారు. మూడు రోజుల పాటు నిర్వహించిన సమావేశాలకు దేశంలోని 19 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారన్నారు. దేశంలో నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు పని భద్రత, వేతనాలకు సంబంధించిన అనేక అంశాలపై సుదీర్ఘ చర్చలు సాగాయన్నారు. సమస్యల పరిష్కారం కోసం నిర్వహించాల్సిన పోరాటాలకు, ఆందోళనలకు ఈ సమావేశంలో ఒక కార్యరూపాన్ని రూపొందిం చుకున్నామన్నారు. దేశంలోని కేరళలో మాత్రమే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు నిధులు ఖర్చు చేస్తూ పలు సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. మరి కొన్ని రాష్ట్రాలల్లో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు నిధులు నామమాత్రంగా ఖర్చు చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం 22శాతం నిధులను మాత్రమే ఖర్చు చేస్తూ మిగిలిన నిధులను ఇతర ప్రభుత్వ పథకాల అమలుకోసం ఖర్చు చేస్తున్నారన్నారు. మరి కొన్ని రాష్ట్రాల్లో ఈ వెల్ఫేర్ బోర్డు నిధులు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డులో ఉన్న నిధులను కేవలం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం మాత్రమే ఉపయోగించాలని, ఇతర కార్యక్రమాలకు ప్రభుత్వం ఖర్చు చేయకూడదన్న డిమాండ్ చేశారు. అందులో భాగంగా దేశ వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ రంగంలోని పలు విభాగాల్లో పనిచేసే కార్మికులందరినీ ఐక్యం చేసికార్మికుల సంక్షేమ బోర్డుల సక్రమంగా పనిచేయించే దిశగా పోరాటాలు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అందుకు ఒక ప్రణాళికను రూపొందించుకొని సమావేశంలో నిర్ణయించుకున్న లక్ష్యాన్ని చేరుకొనేందుకు అవసరమైన చర్యలు తీసుకొనే దిశగా పయనిస్తామన్నారు. ఈ క్రమంలో భవన నిర్మాణ కార్మికుల ఇళ్లకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సుమారుగా దేశ వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులందరి నుంచి దాదాపుగా కోట సంతకాల సేకరణ చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఎక్కువ శాతం కార్మికులు జాతీయ రహదారుల నిర్మాణం, పోర్టుల నిర్మాణం, రైల్వే లైన్ల నిర్మాణం, ప్రాజెక్టుల నిర్మాణం రంగంలో పనిచేస్తున్నారని, వీరందరికీ ఈఎస్ఐ, ప్రావిడెంట్ ఫండ్,కనీస వేతనాలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఈ డిమాండ్ల పరిష్కారం కోసం రాబోవు రోజుల్లో ప్రధాన సిడబ్ల్యూఎఫ్ఐ పనిచేయాలని సమావేశాల్లో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మిక రంగంలో అనేక లక్షల మంది పనిచేస్తున్నారని, 16 లక్షల మందిని సిడబ్ల్యూఎఫ్ఐ సంఘ సభ్యులుగా చేర్పించే దిశగా కృషి చేయాలని , ఆ లక్ష్యాన్ని చేరుకొనేందుకు అన్ని రాష్ట్రాలల్లో సిడబ్ల్యూఎఫ్ఐ కమిటీలు పనిచేయాలని నిర్ణయం తీసుకు న్నామన్నారు. ఎపి బిల్డింగ్ అండ్ అదర్‌కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వి.నరసింహారావు, జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి గోపాల్, రూరల్ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి కొండా ప్రసాద్ ఉన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్

'స్వచ్ఛ నెల్లూరు'కు సహకరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్ర గహ నిర్మాణ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, స్వచ్ఛ్ భారత్ మిషన్ లు సంయుక్తంగా "చెత్త రహిత నగరం వైపు ప్రజలను ప్రేరేపించడానికి ప్రయత్నాలను ప్రారంభించాయని, స్వచ్ఛ నెల్లూరు సాకారానికి నగర ప్రజలంతా సహకరించాలని కమిషనర్ వికాస్ మర్మత్ పిలుపు నిచ్చారు. కమిషనర్ నేతత్వంలో ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 సఫాయి సురక్ష సివిర్ కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం 7 గంటలకు స్థానిక బారాషాహీదు ప్రాంగణం పరిసరాల స్వచ్ఛతే లక్ష్యంగా "వాటర్ ఫ్రంట్ ఏ బారా షహీద్ దర్గా" కార్యక్రమాన్ని దర్గాలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కమిషనర్ నేతత్వంలో స్వర్ణాల చెరువు, బరాషాహీదు ప్రాంగణంలోని వ్యర్థాలను తొలగించి స్వచ్ఛతను చాటారు. స్వచ్ఛత లీగ్ బ్రాండ్ అంబాసిడర్, అంతర్జాతీయ వెయిట్ లిఫ్టర్ కొమ్మెర్ల తులసి, నెల్లూరు నగర పాలక సంస్థ అధికారులు, ఇండోర్/ఔట్ డోర్ సిబ్బంది, సచివాలయ సెక్రెటరీలు, ఫిట్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులతో ప్రజా ఉద్యమాలను అడ్డుకోలేరు..

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు, పోలీసుల అణచివేత చర్యలకు నిరసిస్తూ సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరైయ్యారు. ఆదివారం నిర్వహించిన ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో నియంత పాలన సాగుతుందన్నారు. ప్రతిపక్ష నాయకుడు మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు , ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే వ్యవస్థనే లేకుండా చేయాలని ఉద్దేశంతో పోలీసులు ద్వారా ఉద్యమాలను ప్రభుత్వం అణిచి వేయాలని చూడటం సరికాదన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. మోహన్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతిపక్షాలు గానీ, వామపక్షాలు ప్రజా సంఘాలు ప్రజాతంత్ర వాదులు ఎవరైనా ప్రజా సమస్యలపై పోరాటానికి పిలుపునిస్తే ఎక్కడికి అక్కడ హౌస్ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం, కేసులు పెట్టడం వంటి చర్యలకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. ప్రజాస్వామ్యంలో పోరాటాలు చేయడం రాజ్యాంగం కల్పించిన నైతిక హక్కు నైతిక విలువలను కాలరాస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వానికి 2024 ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు ఈ రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాజయ్య, సిపిఐ సీనియర్ నాయకులు రామరాజు, ఐఎన్ఎల్ రాష్ట్ర అధ్యక్షులు సమీ హుసేని, సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, జనసేన నాయకులు గునుకుల కిషోర్, జనసేన నాయకులు షబ్బీర్, ఎస్ డి పి ఐ నగర అధ్యక్షులు ఆబిద్, ముస్లిం ఫెడరేషన్ నాయకులు జియా, నందయ్య, షానవాజ్, మస్తాన్, మున్నా, ఆది, రమణయ్య, రామకష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

సముద్రతీరం పరిశుభ్రతకు చర్యలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సముద్రతీరం పరిశుభ్రత అందరి బాధ్యత అని మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ యు. వి రంగనాథ బాబు పేర్కొన్నారు. ఆదివారం తోటపల్లి గూడూరు మండలం కోడూరు బీచ్ వద్ద మత్స్యకార సంక్షేమ సమితి (ఎంఎస్ఎస్) ఆధ్వర్యంలో స్వచ్ఛ సాగర్-సురక్షిత సాగర్ నినాదంతో తీరప్రాంత పరిశు భ్రత దినోత్సవాన్ని నిర్వహించారు. రంగనాథ బాబు మాట్లాడుతూ 1950లో ప్లాస్టిక్ ప్రవేశించిందన్నారు. అది విజంభించి తీరప్రాంత పరిరక్షణకు విఘాతం కలిగిస్తోందని రంగన్నాథబాబు తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే 2050 నాటికి కాలుష్యం ఎవరెస్ట్ శిఖరాన్ని మించి పోతుందని శాస్త్రవేత్తలు అంచనా వేశారని అయన చెప్పారు. కష్ణపట్నం మెరైన్ పోర్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ పర్యాటక ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛం దంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మత్స్యకార సంక్షేమ అధికారి (ఎఫ్డిఓ) సంజయ్, స్టీఫెన్, మత్స్యకార సంక్షేమ సమితి జిల్లా అధ్యక్షులు సిహెచ్ రమేష్, మండల అధ్యక్షులు కంజి సుధాకర్, మురళి సాగర మిత్ర ప్రతినిధులు పి. విజయలక్ష్మి, జయ శ్రీ, మత్స్యకార సంక్షేమ సమితి ప్రతినిధులు ఉన్నారు.



ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు



టిడిపిలో 'పువ్వాడి' చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గంలోని వైసిపికి చెందిన ముఖ్య నాయకుడు పువ్వాడి రమణయ్య నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా పార్లమెంటు అధ్యక్షులు నూకసాని బాలాజీ సమక్షంలో ఆదివారం టిడిపిలో చేరారు. వైసిపి నాయకులు పువ్వాడి రమణయ్య గత కోద్ది రోజులుగా ఎంఎల్ఎ మహీధర్ రెడ్డికి వ్యతిరేకంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో వైసిపిని వీడి రమణయ్య టిడిపి తీర్థం పుచ్చు కున్నారు. పార్టీ కండువా కప్పి రమణయ్య ను టిడిపి శ్రేణులు ఆత్మీయంగా ఆహ్వానం పలికారు.



పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు : పేదల సహాయార్థం నిర్వహిస్తున్న ఎన్నో కార్యక్రమాల్లో భాగంగా కందుకూరు పట్టణంలో ఆదివారం ప్రతి ఇంట్లో దుస్తులు పాత, కొత్తవి వారికి సరిపోనివి, ఉపయోగపడనివి సేకరించి పేదలకు ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ సంస్థ నిర్వాహకులు అందజేస్తున్నారు. మన్నేటికోటలో నివాసం ఉండే వద్ధులకు, పిల్లలకు వాటిని అందజేశారు. ప్రెసిడెంట్ సాజిద్, సెక్రటరీ షంషేర్, ట్రజరర్ హఫీజ్, ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, షంషఉద్దీన్ పాల్గొన్నారు.



దీక్షల్లో ఎంఆర్‌పిఎస్ నాయకులు

ఎస్‌సి వర్గీకరణ కోరుతూ దీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు : ఎస్‌సి వర్గీకరణతోనే మాదిగల అభివృద్ధి సాధ్యమౌతుందని ఎంఎస్‌పి జిల్లా ఇన్‌ఛార్జి సూరిపాక వాసుదేవరావు పేర్కొన్నారు. ఎస్‌సి వర్గీకరణ సాధన కోసం ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 18వ తేదీ నుంచి 22 తేదీ వరకు జరిగే ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్‌సి వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట చేస్తున్న దీక్షలు తొమ్మిదో రోజుకు చేరాయి. ఆదివారం ఈ దీక్షలను ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ , ఎంఎస్‌పి మహిళా ఇన్చార్జ్ గేరా జానకి మాల ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం.ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్ లో ప్రవేశ పెట్టాలని వర్గీకరణ జరిగితేనే మాదిగల అభివద్ధి సాధ్యం అవుతుందని అభిప్రాయపడ్డారు. ఎంఎస్పీ, జిల్లా కో కన్వీనర్ కోళ్లగట్ల రమేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సూరిపాక ఉదయ్ కష్ణ మాదిగ,ఎంఎస్పీ నాయకులు,ఏసుపోగు జయరాజు మాదిగ,తిరుపతి పెంచలయ్య మాదిగ ఎంఎంఎస్ నాయకురాలు పి.కుమారి మాదిగ,,. కోళ్లగట్ల. మణి,రొకరొకల మురళి ఇ.అజయ్.జి. మమత,లక్ష్మీలి పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు రిమాండ్ విషయంలో

ప్రభుత్వాన్ని నిందించడం సరికాదు : కాకాణి


ప్రజాశక్తి-నెల్లూరు : నారా చంద్రబాబునాయుడు అధికారాన్ని అడ్డంపెట్టుకుని అవినీతికి పాల్పడ్డారని, ప్రజాధనాన్ని దోచుకున్న తీరుపై సాక్ష్యాధారాలతో సహా సిఐడి కోర్టుకు అందజేసిందని, కోర్టు సాక్ష్యాధారాలు పరిశీలించిన తర్వాత చంద్రబాబుకు రిమాండ్ విధించిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన నగరంలోని జిల్లా వైసిపి కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. గత కొద్దిరోజులుగా సిఐడిని, ప్రభుత్వాన్ని నిందించటం, చివరకి వాదించిన న్యాయవాదుల్ని, తీర్పు ఇచ్చిన న్యాయ మూర్తులను నానా రకాలుగా డిబేట్స్ పెట్టి తిట్టించడం చేస్తున్నారని ఇది దుర్మార్గమైన చర్య అన్నారు. ఓటుకు నోటు కేసులో అరెస్టు చేస్తారనే భయంతో నారా చంద్రబాబునాయుడు ఆంధ్రాకు వచ్చారన్నారు. లోకేష్ బాబు ఢిల్లీ యాత్ర అట్టర్ ఫ్లాప్ అయిందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు కొడుకు లోకేష్ ఢిల్లీ వెళ్లి జాతీయ స్థాయిలో ఎపిలో ఏమి జరిగిందో వివరిస్తాడని భావించారన్నారు. అయితే అందరూ అనుకున్నట్లుగానే లోకేశ్‌ను ఢిల్లీలో పట్టించుకున్నవారే లేరన్నారు. ఇక్కడ తెలుగులో మాట్లాడినట్లే ఢిల్లీలోనూ అదే అరకొర జ్ఞానంతో లోకేశ్ మాట్లాడరని, జాతీయ మీడియా ప్రశ్నలకు లోకేశ్ సమాదానం ఇవ్వలేకపోయారన్నారు. తన తండ్రిని జైలు నుంచి బయటకు తీసుకొచ్చేందుకు ఢిల్లీలో న్యాయవాదుల చుట్టూ లోకేష్ తిరుగుతున్నారన్నారు. ఇదిలా ఉంటే స్కిల్ స్కామ్ లో లోకేశ్ అవినీతికి పాల్పడ్డాడని చంద్రబాబు కుటుంబమే భావిస్తోందన్నారు.రాజమండ్రి జైల్ సూపరింటెండెంట్ రాహుల్ సెలవునూ వక్రీకరించారని, వాస్తవానికి రాజమండ్రి జైల్ సూపరింటెండెంట్ రాహుల్ భార్య అనారోగ్యం పాలైందన్నారు. దీంతో జైల్ సూపరింటెండెంట్ రాహుల్ సెలవు మీద వెళ్తే ఎల్లో మీడియాలో వక్రీకరించి చూపించారు. చివరికి జైల్ సూపరింటెండెంట్ భార్య అనారోగ్యంతో మతి చెందారు. తర్వాత పచ్చ మీడియా ఎలా రాస్తోందో ప్రజలకు అర్థమైంది. సూపరింటెండెంట్ భార్య అస్వస్థతతో సెలవు పెడితే.. ప్రభుత్వానికి ముడిపెడుతూ పచ్చ మీడియా దిగజారి పోయింది. ఇంతకంటే.. దౌర్భాగ్య పరిస్థితులు మరొకటి ఉండదన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

వినాయక చవితి శుభాకాంక్షలు : వేమిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లా వాసులకు, వైసిపి నాయకులకు , అభిమానులకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, అందరి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రతి ఒక్కరూ మట్టి గణపయ్యను పూజించాలని సూచించారు. ప్రజలు చేసే ప్రతికార్యం ఆ వినాయకుడి ఆశీస్సులతో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.



వేమిరెడి ప్రభాకర్‌రెడ్డి, ఎంపి



మట్టి విగ్రహాలతో

పర్యావరణ పరిరక్షణ..!

ప్రజాశక్తి- తోటపల్లిగూడూరు

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించి పర్యావరణను పరిరక్షించాలని మండల ఉపాధ్యక్షులు చెరుకూరు శ్రీనివాసులు నాయుడు సూచించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పినాకిని లయన్స్ క్లబ్, జోనల్ సెక్రెటరీ తాతా కిషోర్, ప్రెసిడెంట్ సునీల్ కుమార్, పినాకిని లయన్స్ క్లబ్ సభ్యులు ఆదివారం తోటపల్లిగూడూరు మండలం సౌత్ ఆములూరు ప్రాథమికొన్నత పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు షేక్. అహ్మద్ బాషా అధ్యక్షతన జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి శ్రీనివాసులు నాయుడు ముఖ్య అతిథి హాజరయ్యారు. అయన మాట్లాడుతూ గ్రామస్తులు సంతోషంగా వినాయక చవితి పండుగ జరుపుకోవాలన్నారు.ఇంకా హెచ్.ఎం. అహ్మద్ బాషా మాట్లాడారు. విద్యార్థులకు మట్టి గణపతి ప్రతిమలను అందజేసిన పినాకిని లయన్స్ క్లబ్, జోనల్ సెక్రెటరీ తాతా కిషోర్, ప్రెసిడెంట్ సునీల్ కుమార్ మరియు పినాకిని లయన్స్ క్లబ్ సభ్యులను హెచ్ఎం అహ్మద్ బాషా అభినందించారు. గ్రామ ప్రజలు, యువత, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కందుకూరులో మాట్లాడుతున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

వైసిపి ఓటమి ఖాయం : సోమిరెడ్డి

చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ కొనసాగుతున్న టిడిపి దీక్షలు

ప్రజాశక్తి-కందుకూరు

నారా చంద్రబాబు నాయుడు అరెస్టుతో జగన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని, వచ్చే ఎన్నికల్లో వైసిపి పరాజయం ఖాయమని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ కందుకూరులోని పార్టీ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం కొనసాగాయి. 5వ రోజు దీక్షలో గుడ్లూరు మండలానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దీక్షలో పాల్గొన్న ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడుకి పార్టీలకతీతంగా మద్దతు ప్రకటిస్తున్నారన్నారు. చంద్రబాబుని, లోకేష్‌ని జైల్లో పెడితే తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో లేకుండా చేయవచ్చని జగన్ రెడ్డి పగటి కలలు కంటున్నారన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన మూడు నెలలకి కేంద్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ పై ఒక ప్రకటన విడుదల చేసిందన్నారు. దేశంలోనే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలిచిందని, గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఘనతేనని చెప్పారు.. జగన్ రెడ్డి ప్రభుత్వం ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం కంటే దారుణంగా పరిపాలిస్తుందన్నారు. ప్రకాశం జిల్లా పార్లమెంటు అధ్యక్షులు నూకసాని బాలాజీ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్ట్ దుర్మార్గమన్నారు. గత తెలుగుదేశం పార్టీ హాయంలో గుడ్లూరు మండలంలో హార్టికల్చర్ యూనివర్సిటీ మంజూరు చేసిందని, జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగున్నర సంవత్సరమైనా కనీసం ప్రహరీ గోడ కూడా నిర్మించలేని దుస్థితిలో ఉందని విమర్శించారు.. కందుకూరు నియోజకవర్గం నుంచి తెలుగుదేశం విజయ డంకా మోగించాలని ప్రతి పసుపు సైనికుడు తెలుగుదేశం పార్టీ విజయం కోసం కషి చేయాలని కోరారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నూకసాని బాలాజీ, ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరావు సమక్షంలో వైసిపి కందుకూరు మాజీ మండల కన్వీనర్ పువ్వాడి రమణయ్య, టిడిపి తీర్థం పుచ్చు కున్నారు.. ఆదివారం ఉదయం దీక్ష ప్రారం భమైనప్పుడు గుడ్లూరు మండలంలోని పరకొండపాడు గ్రామానికి చెందిన ఐదో వార్డ్ మెంబర్ అత్యాల యేసురత్నం, పొట్లూరు గ్రామానికి చెందిన పూసపాటి వర్మ రాజు, పులిపాటి యోగేష్, గుడ్లూరు గ్రామానికి చెందిన పాలడుగు హనుమంతరావు, అంగుసు రవణమ్మ, శ్రీనివాసులు, అంబలకారి చిట్టిబాబు, తదితర కుటుంబాల వారు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, గుడ్లూరు మండల నాయకులు బొబ్బూరి నాగేశ్వరరావు చిత్తారి మల్లికార్జున, మద్దసాని కష్ణ, ఉమ్మనేని సుబ్బారావు, చిత్తారి శ్రీనివాసులు, రావూరి వేణు, చెన్నారెడ్డి మహేష్ ఉన్నారు.

నెల్లూరు : టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కార్యాలయంలో ముస్లిం మైనార్టీ మత పెద్దలు, నాయకులు సంయుక్తంగా పోస్టు కార్డులతో నిరసన దీక్షలు చేపట్టారు. ఆదివారం రూరల్ ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో పోస్టుకార్డులతో నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిల మాట్లాడారు. అధికార పక్షం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినప్పటికీ తమ నాయకుడు నారా చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా ప్రజాక్షేత్రంలోకి వస్తారన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వ చర్యలను, ప్రతిపక్ష నాయకులను ఏ తరహాలో వేధింపులకు గురి చేస్తుందో ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రజల్లో ఈ అంశాలపై విస్తృత స్థాయిలో చర్చలు సాగుతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి ఘోర పరాజయం తప్పదన్నారు. రాష్ట్ర కార్యదర్శిలు జెన్నీ రమణయ్య, దొడ్డపనేని రాజా నాయుడు, ఎం.ఎస్.ఎం.ఈ. స్టేట్ డైరెక్టర్ కరిముల్లా, కార్పొరేటర్లు బద్దెపూడి నరసింహ గిరి, చేజర్ల మహేష్, కో ఆప్షన్ జెడ్పిటిసి మెంబర్ అల్లాబక్షు, మండల కోఆప్షన్ మెంబర్ మొహిద్దిన్, షంషుద్దీన్, క్లస్టర్ ఇంచార్జిలు మన్నెం పెంచాల నాయుడు, జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, అల్లా బక్షు, కనపర్తి గంగాధర్, నయమత్, ఆసిఫ్ భాష, హయత్ బాబా, మౌలానా అజీజ్, బాబు, సర్తాజ్, చిన్న మస్తాన్, అస్లాం, జిలాని, కరిముల్లా, చాన్ బాషా,ఖాదర్ బాషా, సత్తార్, ఇలియాజ్, అబ్దుల్, అఫ్జల్,హుస్సేన్ ఉన్నారు.



నెల్లూరులో నిరసన తెలుపుతున్న ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి

బిజెపి ప్రభుత్వానికి రాజకీయ మూల్యం తప్పదు

ప్రజాశక్తి-కావలి

కేంద్రంలోని బి.జె.పి. ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన హామీ అయిన ఎస్.సి. రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించక పోతే, రానున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని వక్తలు హెచ్చరించారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు 18వ తేదీ నుంచి 22 వరకు జరిగే పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ, కావలి నియోజకవర్గ కేంద్రం స్థానిక ఎ.ఎం. బేకరీ ఎదుట, వైఎస్ఆర్ విగ్రహం సమీపంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ముందు ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో ఆదివారం 6వ రోజు కొనసాగు తున్న రిలే దీక్షల్లో ఎం.ఇ.ఎఫ్. జాతీయ ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లుమాదిగ, చంద్రశేఖర్ మాదిగ సీతారామయ్యమాదిగ ఆధ్వర్యంలో దీక్షలు చేపట్టారు. కార్యక్రమంలో అనంతరం వారు మాట్లాడుతూ ఎస్‌సి వర్గీక రణ ద్వారానే మాదిగలకు ఉప కులాలకు భవిష్యత్తు ఉంటదని వారు తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన 100రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి, నేటికీ 9సంవత్సరాలు గడుస్తున్నా మాట నిలబెట్టు కోలేదని తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ ప్రభుత్వం వర్గీకరణ చేస్తానని చెప్పిన హామీలను గుర్తు చేస్తూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వంపై వచ్చే పార్లమెంటు సమావేశాల్లోనే తమ పార్టీ సభ్యులతో ఒత్తిడి తెచ్చి, సామాజిక న్యాయమైన వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే విధంగా చొరవ తీసుకోవాలని తెలియజేశారు. 6వ రోజుదీక్షలో ఎంఎస్‌పి నియోజకవర్గ కన్వీనర్ అక్కిలిగుంట ఏసురత్నం మాదిగ, ఎం.ఆర్.పి.ఎస్. మండల కోకన్వీనర్ మంద రసూల్ మాదిగ, ఎంఎస్‌పి మండల కన్వీనర్ కత్తి శివయ్య మాదిగ, ఎం.ఆర్.పి.ఎస్ పట్టణ కన్వీనర్ మంద మహేష్ మాదిగ, బి నవీన్, బి.ప్రవీణ్, జె.సల్మాన్ రాజు, నాయకులు పి.మాల్యాద్రి మాదిగ, పి.అచ్చయ్య మాదిగ, పి.మస్తానయ్య మాదిగ, పి.హజరత్ మాదిగ, బి.రమణయ్య మాదిగ, బి.చినమాలకొండయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

మగ్గం వర్క్‌లో మహిళలకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-కావలి

సంయుక్త సేవాసంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవి కుమార్, అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ కార్యాలయంలో ఆదివారం మహిళలకు "ఉచిత మగ్గం శిక్షణా తరగతులు" ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో దాత ప్రముఖ వ్యాపారవేత్త రోటేరియన్ బచ్చు.వీరాస్వామి, రోటరీ క్లబ్ సభ్యులు కె.గోపీక్రిష్ణ, ఎమ్.వెంకటసుబ్బయ్య, జి.స్వర్ణలత, జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు తోట.వెంకటేశ్వర్లు, హరినాథ్ రెడ్డి, ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్ బీ, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాదర్ భాషా, వాయిస్ ఆఫ్ ముస్లిం మొగల్ సలీం బేగ్, సంయుక్త సేవా సంస్థ సభ్యులు బుర్లా.రఘుకుమార్ రెడ్డి, ఎమ్.అజిత్‌బాబు, నేలటూరి.శివప్రసాద్, పి వి సాయి తేజ, మగ్గం శిక్షణా ట్రైనర్ జుబేదా, ట్యూషన్ టీచర్ రుహిత విచ్చేశారు. దాత బచ్చు.వీరాస్వామి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఉచిత మగ్గం శిక్షణా తరగతులు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవాసంస్థ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో గతంలో కుట్టు శిక్షణ, బ్యూటీ పార్లర్ కోర్సులు ద్వారా 200 మంది మహిళలకు ఉచితంగా శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పుడు బచ్చు.వీరాస్వామి పూర్తి సహకారంతో మగ్గం వర్క్‌లో ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు నేడు ప్రారంభోత్సవం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మగ్గం వర్క్ శిక్షణ ఇచ్చేందుకు పూర్తి సహకారం అందించిన బచ్చు వీరాస్వామికి సన్మానం చేసి ధన్యవాదాలు తెలిపారు. దాత బచ్చు.వీరాస్వామి మాట్లాడుతూ డాక్టర్ బెజవాడ రవికుమార్ చేస్తున్న సేవలను చూసి తాను ఆదర్శంగా తీసుకుని నేడు ఈ మగ్గం వర్క్ శిక్షణా తరగతులకు అవసరమైన నిధులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంయుక్త సేవాసంస్థ ద్వారా చేస్తున్న సేవలను అభినందించారు. సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలు 10వ తరగతిలో మంచి మార్కులు సాధిస్తే తరువాత చదివేందుకు అవసరమైన నిధులను ఏర్పాటు చేస్తానని తెలిపారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్రను ప్రత్యేకంగా అభినందించారు. మగ్గం వర్క్ శిక్షణ తీసుకునేందుకు వచ్చిన మహిళలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మంచిగా శిక్షణ పొందాలని సూచించారు.

యువకుడికి రోడ్డు ప్రమాదంలో గాయాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని అప్పారావుపాలెం మాతమ్మ గుడి వద్ద ఆదివారం ట్రాక్టర్ ఢీ కొనడంతో దివ్యాంగ యువకుడు గాయపడిన సంఘటన చోటు చేసుకుంది. బాధితుల వివరాలు మేరకు.. గ్రామానికి చెందిన సిహెచ్ పెంచలయ్య దివ్యాంగుడు తన మూడు చక్రాల వాహనంలో సొంత పనిమీద గ్రామంలో రోడ్డు మలుపు తిరుగుతుండగా మాతమ్మ గుడి సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ వేగంగా వచ్చి ఢీకొంది. దాంతో పెంచలయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. అతనిని వైద్యం కోసం ఆస్పత్రికి తరలించారు. బాధిత బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

పలుచోట్ల విశ్వకర్మ జయంతి

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని విశ్వబ్రాహ్మణ భవనంలో ఆదివారం విశ్వకర్మ జయంతిని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ఖజానా వెంకట శేషయ్య ఆచారి కావలి పట్టణ, మండల విశ్వబ్రాహ్మణ సేవాసంఘం నూతన అధ్యక్షులు పుత్తూరు సుధాఆచారి, కమిటీ సభ్యులు, విశ్వ బ్రాహ్మణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా విశ్వబ్రాహ్మణ యువజన అధ్యక్షుడిగా నాగార్జున ఆచారి కమిటీసభ్యులను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశ్వకర్మ జయంతిని పండుగ దినంగా సెలవు ప్రకటించడంతో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి తళ్లం నరేంద్ర ఆచారి, కోశాధికారి అన్నవరపు శ్రీనివాస ఆచారి, కమిటీ సభ్యులు, తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి పూజ చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.వి.ఐ. అధికారి రాములు మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న జరుపుకుంటామని తెలిపారు.

గణేష్ ఉత్సవాలకు సర్వంసిద్ధం


ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్ : ఆదివారం జరగబోయే గణేష్ ఉత్సవాలకు నెల్లూరు వాసులు వినాయకుని ప్రతిమలతో సిద్ధమయ్యారు. పట్టణంలో వివిధ రకాల వ్యాపారస్తులు వినాయక చవితి పండుగ సంబంధించి వస్తువులను విక్రయించడంలో బిజీగా ఉన్నారు. ఈ సందర్భంగా పట్టణం కళకళలాడుతుందన్న వర్గాల వారు చవితిని జరుపుకొనుటకు ఉత్సాహం చూపిస్తున్నారు. ఎన్నికల సంవత్సరం కావడంతో రాజకీయ ఫ్లేవర్ కనరాదును కూడా వదలలేదు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : గణపతి ఉత్సవాలు దేశంలో ఘనంగా జరుపుకుంటారు. చిన్నపిల్లల నుండి పెద్దల వరకు తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు అత్యంత ఇష్టంతో ఆహ్లాదంగా జరుపుకునే పండుగ వినాయక చవితి విఘ్నులకు అధిపతి వినాయకుడు కావడంతో వినాయకుడు కావడంతో ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో వినాయక చవితి సందర్భంగా గ్రామీణ పట్టణ పండుగ వాతావరణం నెలకొంటుంది.

ప్రజాశక్తి-సంగంలో వినాయక చవితి సందడి మొదలైంది. రేపటి నుండి వినాయక చవితి ఉత్సవాల ప్రారంభం కానుండడంతో వీధి వీధిన యువకులు వినాయక విగ్రహాలు ఏర్పాటుకు మండపాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. మండపాలను అత్యంత సుందరంగా ముస్తాబు చేస్తున్నారు.

పటిష్టంగా 'జగనన్న ఆరోగ్య సురక్ష'

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య



ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు ప్రాముఖ్యతను ఇస్తూ ఆయా రంగాల అభివృద్ధికి పలు కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుంది. అందులో భాగంగా ప్రజలందరికీ ఆరోగ్య భరోసా కల్పించాలన్న లక్ష్యంతో 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం 15వ తేదీ నుంచి ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో ఏ విధంగా అమలు చేస్తున్నారో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య మాటల్లో...

ముఖాముఖి

ప్రశ్న. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏ విధంగా జిల్లాలో అమలు చేస్తున్నారు..?

జవాబు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రెండు దశల్లో నిర్వహిస్తున్నాం. మొదటి దశలో ప్రతి ఇంటికి వలంటీర్లు, ఆరోగ్య సారధులు, ప్రజాప్రతినిధులు తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి ఆరోగ్యంపై అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆరోగ్య సర్వే నిర్వహిస్తారు. ఈ సర్వేలో అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి ప్రభుత్వం 30వ తేదీ నుంచి ఏర్పాటు చేస్తున్న ఉచిత మెడికల్ క్యాంపు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తాం.

ప్రశ్న. జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలులో భాగంగా ప్రజలకు వైద్య ఆరోగ్య శాఖ ఎటువంటి సేవలందిస్తుంది. ఈ కార్యక్రమంలో ఎవరెవరు భాగస్వాములు కానున్నారు..?

జవాబు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సూచనల మేరకు జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పటిష్టంగా అమలు జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని సచివాలయాల్లో పనిచేస్తున్న వాలంటీర్లు తమ పరిధిలోని అన్ని కుటుంబాలను సందర్శించి ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు 15వ తేదీ నుంచి ప్రారంభించారు. బి.పి., సుగర్, మలేరియా, డెంగీ, టి.బి. వంటి వ్యాధుల నిర్ధారణ పరీక్షలు చేస్తాం. 16వ తేదీ నుంచి వైఎస్ఆర్ విలేజ్ క్లీనిక్, వైఎస్ఆర్ అర్బన్ క్లీనిక్‌ల పరిధిలోని గృహాలను ఎఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు (సిహెచ్ఒలు) సందర్శిస్తారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి ఎఎన్ఎంలకు, క్లస్టర్ హెల్త్ ఆఫీసర్లకు సమాచారం అందజేస్తారు. ఈ సమాచారం అందుకున్న ఎఎన్ఎంలు, సిహెచ్ఒలు అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుల వద్దకు చేరుకొని అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం అంతా 15 రోజుల్లో పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ పరీక్షల్లో ఏ వ్యాధితో బాధపడుతున్నారో నిర్ధారణ అయిన తరువాత వారికి చికిత్సలు నిర్వహించేందుకు నగరంలో అయితే వార్డు స్థాయిలో, గ్రామాల్లో అయితే మండల స్థాయిలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపులకు తరలిస్తాం. ఇంటింటి సర్వే నిర్వహణ సమయంలో సాధారణ వాటితోపాటు దీర్ఘకాలిక వ్యాధులు, గర్భిణులు, బాలింతలు, తగిన బరువులేని పిల్లలు, క్షయ, కుష్ఠు వ్యాధులు కలిగిన వారు ఉంటే ప్రత్యేక దృష్టి సారిస్తాం.

ప్రశ్న. జిల్లాలో మెడికల్ క్యాంపులు ఎప్పటి నుంచి ఏర్పాటు చేస్తున్నారు. మెరుగైన చికిత్సలు అవసరమైన వారికి చికిత్సలు నిర్వహించేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు..?

జవాబు. ఆరోగ్య సమస్యలున్న వారు వైద్య శిబిరాలకు హాజరయ్యేందుకు వీలుగా ఎఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు టోకెన్ నెంబర్లు అందజేస్తారు. వీరు 30వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరాలను వైద్య, ఆరోగ్య శాఖ ఏర్పాటు చేయనుంది. ప్రతిరోజూ ప్రతి మండలంలోనూ ఏదో ఒక వైఎస్సార్ విలేజ్ క్లీనిక్‌తో పాటు ప్రతి పట్టణంలోనూ ఏదో ఒక వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తారు. ఈ మెడికల్ క్యాంపులో ఇద్దరు స్పెషలిస్టులు, ఇద్దరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు పాల్గొంటారు. ఇక్కడ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేస్తాం. చికిత్సలు అవసరమైన వారిని గుర్తించి ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రెఫర్ చేస్తాం.



పూజారులుగా మహిళలు

- హర్షం వ్యక్తం చేసిన కావలి ఉమెన్స్ ఫోర్స్

ప్రజాశక్తి-కావలి : తమిళనాడులో తొలిసారిగా ఆలయ పూజారులుగా, రమ్య, రంజిత, కృష్ణవేణి అను ముగ్గురు మహిళలు 'కులాల అడ్డు గోడలను ఛేదించి,' గుడిలోకి ప్రవేశించి, లింగ సమానత్వానికి ప్రతీకగా నిలవబోతున్నారని ఇది మహిళా లోకానికి గర్వకారణమని కావలి కావలి ఉమెన్స్ ఫోర్స్ సభ్యులు వ్యాఖ్యానించారు. ఆదివారం వారు మీడియాతో మాట్లాడుతూ "సనాతన ధర్మం ప్రకారం దేశంలో దేవుని సేవించే భాగ్యం కొన్ని కులాలకే" అనే దానికి సవాలుగా అందరికీ దేవాలయాల్లో కులాతీతంగా, లింగ భేదానికి అతీతంగా తమిళనాడు ముగ్గురు మహిళలు ఉత్తేజం కలిగించడం అత్యంత హర్షణీయమన్నారు. మహిళలు ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని అన్ని రంగాలలో తమ శక్తియుక్తులను నిరూపించు కుని యువతులకు స్ఫూర్తిదాయకం కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించి, మహిళాభివృద్ధిపై తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. కావలి ఉమెన్స్ ఫోర్స్ బాధ్యులు సి.శారద, (కన్వీనర్), ఎస్.ప్రభావతి (ప్రెసిడెంట్), జి.అమరజ్యోతి(సెక్రటరీ), పార్వతీ శంకర్ (వైస్ ప్రెసిడెంట్), నూర్జహాన్, ఫాతిమా, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కాలుష్య నివారణకు కృషి చేయాలి

ప్రజాశక్తి-ముత్తుకూరు



మట్టి వినాయక ప్రతిమలు అందజేస్తున్న దృశ్యం

కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదాని కృష్ణపట్నం పోర్ట్ సిఒఒ సంజయ్ కొత్త పేర్కొన్నారు. ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంలో పోర్ట్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓజోన్ పొర పరిరక్షణ కోసం మనందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఓజోన్ పొర రక్షణ కాలుష్య నివారణతోనే సాధ్యమన్నారు. అందులో భాగంగానే ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి వాటిని పరిరక్షణ చేయాలన్నారు. పోర్ట్ కాలుష్య నివారణకు అనేక చర్యలు చేపడుతునట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగించాలన్నారు. ఓజోన్ పొరను పరిరక్షణ చేయకపోతే మానవాళి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపారు. భూమి మీద జీవన విధానం బాగుండాలంటే ఓజోన్ పొర దెబ్బ తినకుండా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. వినాయక చవితి వేడుకలను మట్టి వినాయక విగ్రహాలు మాత్రమే ఉపయోగించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన పోర్టు ఉద్యోగులు కార్మికులకు మట్టి వినాయకుల విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఆర్ హెడ్ గణేష్ శర్మ, సెక్యూరి డిజిఎం మనోహర్ బాబు, రమేష్ బాబు, వేణుగోపాల్ రెడ్డి, రాంబాబు, శ్రీనివాసులు, వివిధ విభాగాలు హెచ్ఒడిలు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

మట్టివినాయక ప్రతిమలను పూజిద్దాం..

ప్రజాశక్తి-కావలి



మట్టి వినాయక ప్రతిమలను పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని ప్రముఖ న్యాయవాది ఇస్కల సాయిరాం ప్రసాద్ పిలుపు నిచ్చారు. వినాయక చవితి తరచుగా వర్షాకాలంలో వస్తుంది కావున మట్టి వినాయక ప్రతిమలను వాడితే పూజలు పూర్తయ్యాక ఆ బొమ్మలను కాలువల్లో కానీ, నీటిగుంటలలో కానీ, చెరువులలో కానీ, సముద్రంలో కానీ నిమజ్జనం చేస్తే, సులభంగా నీటిలో కరిగి పోతుందన్నారు. దాని వల్ల నీరు, వాతావరణం కాలుష్యం, ప్రకృతి వికృత రూపం లాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. అంతేకాకుండా మత్స్యసంపద కూడా కాపాడుకోవచ్చని తెలిపారు. అలా కాకుండా రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తయారు చేసే విగ్రహాల వల్ల పర్యావరణానికి తీరని లోటని కేన్సర్ లాంటి వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా శబ్ద కాలుష్యం వాయు కాలుష్యం తీవ్రంగా చేయకుండా మనకు రక్షణగా ఉన్న ఓజోన్ పొర కాపాడుకుందామని మానవజాతి పరిణామంలో వినాయక చవితి పండుగ మనకు ఎన్నో విషయాలు నేర్పుతుందన్నారు. చెట్టు, పుట్ట, నేల, నీరు, నింగి ఇవన్నీ జీవకోటికి జీవితంలో వరాలే అని ప్రకృతి భాగాలే అని అందువల్ల ప్రకృతిని ప్రేమించడం, ఆరాధన చేయడం అనాదిగా మన సంస్కృతిలో వస్తున్న భాగాలే అని కూడా తెలిపారు. అలాగే నిమజ్జనం సమయంలో యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ప్రభుత్వం వారు అందించే సూచనలు పాటించాలని, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ప్రకటనలో తెలిపారు.

సాధారణ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-అల్లూరు

అల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆదివారం సాధారణ సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దర్శిగుంట శశిరేఖ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి శశిరేఖ మాట్లాడుతూ జరగబోవు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండలంలో అధికారులు ప్రజలు జయప్రదం చేయాలన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో గ్రామాలలో నీటిపారుదల శాఖ, విద్యుత్ శాఖ, వివిధ శాఖల సమస్యలను వివరించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురించి చర్చించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎస్.శ్రీదేవి, జెడ్‌పిటిసి వేనమ్మ, వైస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపిపి సురేంద్ర, వైస్ ఎంపిపి వాసు, ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు పాల్గొన్నారు.

'గడపగడపకు'తో గ్రామాలు అభివృద్ధి

ప్రజాశక్తి-మర్రిపాడు

'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంతో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. నందవరం సచివాలయం పరిధిలో ఆదివారం రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత నందవరం చెరువు కట్ట వద్ద దాతల సహకారంతో నిర్మించిన ఆర్ఒ వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ప్రజలకు ఎంతో ఉపయోగపడేలా ఆర్ఒ ప్లాంట్ నిర్మాణం చేపట్టడంపై దాతలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎస్‌సి, ఎస్‌టి కాలనీల్లో పర్యటించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి కాలనీవాసులు తెలిపిన సమస్యలను పరిష్కరించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందవరంలో ప్రజలు తమ ఇంటి సమస్యలను తమ దృష్టికి తీసుకు రావడం జరిగిందని, వెంటనే అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆత్మకూరు నియోజక వర్గాన్ని నుడా పరిధిలోకి చేర్చడం ద్వారా 15 వేల గృహాలు మంజూరయ్యాయని వివరించారు. ఇందులో జగనన్న కాలనీల ద్వారా 10వేల గృహాలు, సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలు చేసుకుంటున్న వారికి 5వేల గృహాలు మంజూరయ్యాయన్నారు. ప్రతి గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణాలను చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందు కోసం స్థానిక ఇంజనీరింగ్ కళాశాల వారితో చర్చించి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, ఐఐటీ తిరుపతి, ఇంజనీరింగ్ కళాశాల వారిని సంయుక్త భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. ఈ అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణంలో స్థానిక



బాధితునితో మాట్లాడుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

ప్రజాప్రజానిధులను భాగస్వాములను చేసి భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బంది కలగకుండా నిర్మాణాలు సాగిస్తున్నామని తెలిపారు. వర్షాలు వచ్చిన సమయంలో కూడా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో అన్ని శాఖల అధికారులతో పాటు ప్రజాప్రతినిధులుగా తామందరం పర్యటిస్తున్నామని, దీని ద్వారా సమస్యలను గుర్తించి పరిష్కరించనున్నట్లు తెలిపారు. సమస్య తెలిపిన ప్రతి అర్జీదారునికి వారి సమస్య ఏ స్థాయిలో ఉందో తెలిపే విధంగా ప్రత్యేక వ్యవస్థను రూపకల్పన చేసినట్లు తెలియజేశారు. దాని ద్వారా సమస్యల పరిష్కారమైన లబ్ధిదారులకు లెటర్ ద్వారా తెలియజేయనున్నట్లు తెలిపారు. అనంతరం నందవరంలోని దర్గా వద్ద ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫకీర్లు తమకు కుల ధృవీకరణ పత్రాల మంజూరు సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేసిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, మండల సచివాలయ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి, మాజీ ఎంపిపి కోనంకి శ్రీనివాసులు నాయుడురసం రామకృష్ణారెడ్డి, ఎంపిటిసి ప్రసాద్, సర్పంచ్ కుమారుడు రామ్మోహన్, అల్లంపాడు సచివాలయ కన్వీనర్ మౌలాలి, పలువురు ఎంపిటిసిలు, సర్పంచ్ లు, వైసిపి నాయకులు బేరి రామ్మోహన్, చింతగుంట రామకృష్ణారెడ్డి, మల్లవరపు రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : మండలంలోని సిరిపురం గ్రామంలో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 184 రోజు సర్పంచ్ జక్కంపూడి రమేష్ ఆధ్వర్యంలో ఎంఎల్ఎ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామానికి చేరుకున్న ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డికి గ్రామ సర్పంచ్ పూలమాలలు వేసి సేలవతో ఘనంగా సత్కరించి ఆహ్వానం పలికారు. అనంతరం గడపగడపకు బయల్దేరిన ఎంఎల్ఎకు ఆ గ్రామంలోని మహిళలు అడుగడుగున పూలమాల వేస్తూ హారతులు పడుతూ ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి ఎంఎల్ఎ లబ్ధిదారులకు ప్రభుత్వ అందజేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని మహిళలతో మాట్లాడుతూ ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు జంపాని రాఘవులు, ఎఎంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, ఉపసర్పంచ్ జ్వాల రావు, ఎంపిపి ఆలూరి కొండమ్మ, ఎంపిడిఒ ఎ వి మోహన్, గ్రామ సచివాలయ సెక్రెటరీ, ఎఎన్ఎం, వలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను నాణ్యతగా చేపట్టాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి పేదవాడి సొంతింటి కలను నిజం చేసేందుకు చేపడుతున్న జగనన్న ఇళ్ల నిర్మాణాలను నాణ్యతగా చేపట్టే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం నెల్లూరులోని ఎంఎల్ఎ మేకపాటి నివాసంలో గృహ నిర్మాణశాఖ డిఇ, ఎఇలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఇప్పటి వరకు ఆత్మకూరు నియోజక వర్గంలో గృహ నిర్మాణాల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో గృహ నిర్మాణాల విషయంలో అధికారులు ఎలాంటి అలసత్వం వహించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డిసెంబర్ నాటికి ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. అధికారులు నెలవారీగా లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసే విధంగా పనిచేయాలన్నారు. అంతేకాక నూతనంగా గృహ నిర్మాణాల కోసం ఎవరైనా అర్జీ దాఖలు చేస్తే సంబంధిత లబ్ధిదారునికి ఆ అర్జీ ఏ దశలో ఉందో తెలియజేసే విధంగా ఉండాలని తెలిపారు. మంజూరైన అనంతరం నిర్మాణం చేపట్టే విధంగా చూడాలన్నారు. గృహ నిర్మాణ లబ్ధిదారులను అధికారులు ప్రోత్సహిస్తూ వారికి ప్రభుత్వం



అధికారులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

ద్వారా, పొదుపు, మెప్మా ద్వారా రుణాల మంజూరయ్యే విధంగా చూడాలన్నారు. సొంతంగా ఇల్లు నిర్మించుకుంటున్న వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని, కాంట్రాక్టర్ ద్వారా ఇళ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నాణ్యమైన ఇళ్ల నిర్మాణాలు జరిగే విధంగా చూడాలన్నారు. లే అవుట్‌లలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించాలని సూచించారు. గృహ నిర్మాణ శాఖ అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుని లే అవుట్‌లకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారుల జాబితాలను సిద్ధం చేయాలని, వాళ్లు కూడా నిర్మాణాలను చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు, మౌలిక సదుపాయాల కల్పనకు గ్రామీణ ప్రాంతాల్లో ఏమైనా సమస్యలు వస్తే తన దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు.



పరామర్శిస్తున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఎంఎల్ఎ మేకపాటి పరామర్శ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

బట్టేపాడు పిఎసిఎస్ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి అమ్మమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబసభ్యులను ఆదివారం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం బట్టేపాడు గ్రామంలోని బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి నివాసానికి వెళ్లిన ఎంఎల్ఎ ఆయన అమ్మమ్మ దేశిరెడ్డి లీలమ్మ దొంగతనానికి వచ్చిన వ్యక్తి చేతిలో దారుణంగా హత్యకు గురై మృతి చెందిన విషయం తెలుసుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ విషయమై పలువురు గ్రామ మహిళలు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి తాము దొంగతనాల విషయమై భయాందోళనలు చెందుతున్నామని తెలపడంతో, గ్రామంలో హత్యకు కారణమైన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు మేకపాటి తెలిపారు. ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, బట్టేపాడు సర్పంచ్ చెరుకూరు చిన్నచెంచయ్య తదితరులున్నారు.

కొనసాగుతున్న టిడిపి రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-సీతారామపురం : టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ, తొందరగా జైలు నుండి విడుదల కావాలని ఆదివారం పలువురు టిడిపి నేతలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలలో విశ్వాసం కోల్పోయి రాబోయే ఎన్నికలలో ఓటమి తప్పదనే భయంతో వైసిపి ప్రభుత్వం టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించి పైసాచికానందాన్ని పొందుతు న్నారని తెలిపారు. త్వరలోనే చంద్రబాబు నాయుడు మచ్చలేని నాయకుడిగా జైలు నుండి బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా టిడిపి అధ్యక్షురాలు కొడవటికంటి భాగ్యకుమారి, పార్లమెంట్ కమిటీ మెంబర్ కలివెళ జ్యోతి, నాయకులు జాషువా, బాలస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : మండల కేంద్రమైన కలిగిరిలోని బ్యాంక్ ఆఫ్ బరోడా దగ్గర మెయిన్ రోడ్డులో జరుగుతున్న నిరాహార దీక్షలో ఆదివారం ఉదయగిరి మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకటరామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్‌లో ఎటువంటి అవినీతి జరగలేదనీ కేవలం జగన్ రెడ్డి సృష్టి మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం నుంచే జగన్ అండ్ కో బాబుని ఈ కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. మద్యం, ఇసుకలో నెలకు రూ.700 కోట్లు దోసుకుంటున్నారని పేర్కొ న్నారు. రాజశేఖర్ రెడ్డి 26 సార్లు చంద్రబాబుపై విచారణ జరిపిస్తే ఎక్కడ అవినీతికి తావులేదని గుర్తు చేశారు. అనంతరం టిడిపి కార్యాలయం నుండి కలిగిరమ్మ దేవాలయం వరకు కాగాడాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో 8 మండలాల నాయకులు కార్యకర్తలు, జనసేన నాయకులు బండారు లక్ష్మి నారాయణ, కార్యకర్తలు పాల్గున్నారు.


ప్రజాశక్తి-కావలి : రాష్ట్రంలోని యువత చదువుతో పాటు స్కిల్ డెవలప్ చేసినపుడే మెరుగైన ఉద్యోగ, ఉపాధి సాధ్యమని నమ్మి స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేసి, లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి,ఆయనను మానసికంగా హింసిస్తారా అని ప్రభుత్వంపై తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి మండిపడ్డారు. ఆదివారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసలు సీమెన్స్ అంటే ఏమిటో, అది ఇచ్చిన శిక్షణ ఏమిటో కూడా తెలియని రోజా నోరుంది కదాఅని రోడ్డెక్కి మాట్లాడటం తగదన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును పథకం ప్రకారం అరెస్ట్ చేయించి సిఎం జగన్ లండన్ ఉండి పైశాచిక ఆనందం చూశారని టిడిపి కోవూరు ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి ఏద్దేవా చేశారు. ఆదివారం కోవూరులో చేపడుతున్న దీక్ష నేపథ్యంలో ఆయన మాట్లాడారు. స్కిల్ డెవలప్మెంట్‌లో అవినీతి సాకుతో బాబును కిల్ చెయ్యడానికి పన్నిన కుట్ర అని ఆందోళన చెందారు. రాష్ట్ర ప్రజలకు పూర్తిగా అర్థమై ందని, దాన్ని బట్టి చూస్తే టిడిపి అధిక మెజారిటీతో విజయ దుందిభి మొగబోతోందన్నారు. కన్వీనర్ ఇంతా మల్లారెడ్డి, నాటకరాణి వెంకట్ అశోక్ రెడ్డి, సునీల్ రెడ్డి, శ్యాం, ఫైరోజ్, హిమాం బాషా, సిపిఐ రామకృష్ణ, వెంకట రమణమ్మ తదితరులు ఉన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ టిడిపి కార్యాలయం వద్ద ఆదివారం రిలే నిరాహార దీక్షలు 5వ రోజుకు చేరుకున్నాయి. ముందుగా కావలి పట్టణంలోని ఎబిఎం కాంపౌండ్‌లో ఉన్న చర్చిలో చంద్రబాబు నాయుడు త్వరలో విడుదల కావాలని, ఆయన ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. నియోజవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో దగదర్తి మండల, పట్టణ పార్టీ శ్రేణులు దీక్షల్లో కూర్చున్నారు. మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా 5వ రోజు దీక్షలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందలాదిగా తరలి వచ్చారు. సంఘీభావం తెలియజేసేందుకు అధిక సంఖ్యలో ప్రజాసంఘాల నాయకులు, మిత్రపక్షాలైన జనసేన నాయకులు అలహరి సుధాకర్ ఆధ్వర్యంలో పలువురు పాల్గొన్నారు. పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి దీక్ష శిబిరానికి విచ్చేసి మాలేపాటికి సంఘీభావం తెలిపి, అక్కడకు విచ్చేసిన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వైసిపి నేతలు చేస్తున్న దారుణమైన చర్యలపై మండిపడ్డారు.

ప్రజాశక్తి-కావలి : నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆయనకు మద్దతుగా ఆదివారం సాయంత్రం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కాగడాల ర్యాలీ నిర్వహించారు. అధిక సంఖ్యలో కావలి నియోజకవర్గం నుండి వచ్చిన టిడిపి శ్రేణులు, జనసేన పార్టీ శ్రేణులు అందరూ ముందుగా కావలి పట్టణ ట్రంక్ రోడ్డులోని నందమూరి తారక రామారావు విగ్రహం మీదుగా ట్రంకు రోడ్డులోని చత్రపతి శివాజీ విగ్రహం వరకు కాగడాలతో ర్యాలీగా వెళ్లి, తిరిగి టిడిపి కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ బాబు అరెస్టుతో ఆవేదన చెంది రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారని, ఆయన జైలు నుంచి విడుదలయ్యే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

ప్రజాశక్తి-కావలి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టను ఖండిస్తూ, టిడిపి గత 4రోజులుగా చేస్తున్న రిలే నిరాహార



దీక్షలకు కావలి పట్టణంలోని ప్రముఖ న్యాయ వాదులు తమ మద్దతును ప్రకటించారు. ఆదివారం టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో వారు దీక్షా శిబిరం వద్దకు విచ్చేసి, టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బా నాయుడుకు తమ మద్దతు తెలియజేశారు. అదే సందర్భంగా శిబిరం వద్దకు వచ్చి ఉన్న మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు బొమ్మిరెడ్డి సురేంద్రలు వారిని ఆహ్వానించారు. కార్యక్రమంలో న్యాయవాదులు రమేష్, అంకయ్య చౌదరి, రాఘవరావు, కోమలి, బాబురావు, మరో 25మంది న్యాయవాదులు పాల్గొని చంద్రబాబు అక్రమఅరెస్ట్‌ను ఖండించారు. ఈ సందర్భంగా పొట్లూరు శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ విలువలను మంట గలుపుతుందని విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నీరుగారుస్తుందన్నారు. ప్రజలు దానిని గమనించాలని, మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.